
# నవభూమి

## జిల్లా అనుబంధం

04 , జూన్,2025 బుధవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in



# కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం



- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం
- విపత్తుల సమయంలో నష్టాల నివారణకు చర్యలు
- 24 గంటలూ టోల్ ఫ్రీ - 1077
- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం-నవభూమి:** ఖమ్మం జిల్లాలో విపత్తుల సమయంలో జరిగే నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందంతోపాటు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుడు వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీవోలు మండలాల వారీగా, మున్సిపల్ కమిషనర్లు నగరాలు, పట్టణాల వారీగా గుర్తించి నివేదిక అందించాలని ఆదేశించారు.

జూన్ 15వ తేదీ నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తూ నదీ ప్రవాహాల వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని తెలిపారు. ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామస్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపదమిత్రలు, గ్రామ గ్రూపుల్లో సమాచారం ఉండాలన్నారు. వరదల పరిస్థితులను కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందన్నారు.

అధికారులందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలపాటు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కంట్రోల్ రూంలో ఉంటుందని, దీనికి వచ్చే ఫిర్యాదుల ప్రకారం అధికారులు స్పందించాలన్నారు. సీపీ సునీల్‌దత్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహకారం ఉంటుందన్నారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ మాట్లాడుతూ నగరంలో సమస్యాత్మక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించామన్నారు.

అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వల్నరబుల్ ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ గౌతమ్‌కుమార్, డీఆర్‌వో పద్మశ్రీ, జడ్పీ సీఈవో దీక్షారైనా, డీఆర్‌డీవో సన్యాసయ్య, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం ఏఎస్‌ఐ మద్దిలేటి, బృందం జగదీశ్, సురేష్‌కుమార్, రిజాజుద్దీన్ జనార్దన్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా 'బడిబాట'

## బడిబాటపై భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సమీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 3 నవభూమి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను అధికంగా నమోదు చేసేందుకు బడిబాట కార్యక్రమాన్ని పకడ్బదీగా నిర్వహించాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఐడీవోసీ కార్యాలయంలో లైన్ డిపార్ట్‌మెంట్స్ అధికారులతో సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య, ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. 6 నుంచి 14 ఏళ్ల వయస్సు కలిగిన బడీడు పిల్లలందరినీ గుర్తించి సమీపంలోని పాఠశాలలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించడానికి ఇష్టపడటం లేదో అందుకు గల కారణాలను కూడా అధికారులు నమోదు చేయాలన్నారు.

జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి.. వాటికి తగిన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ పథకం ద్వారా జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠశాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, సీపీవో సంజీవరావు, మెప్మా పీడీ రాజేశ్, డీఈవో వెంకటేశ్వరాచారి, జిల్లా బీసీ సంక్షేమాధికారి ఇందిర, మహిళా, శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# దేశానికే తలమానికంగా భూ భారతి

- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో భూ భారతి సర్వే
- రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని
- ప్రారంభించిన మంత్రులు తుమ్మల,పొంగులేటి

2

# ఆయిల్ ఫామ్ పంటకు రాజధాని ఉమ్మడి ఖమ్మం



- ప్రతి ఒక్కరిని పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించండి
- వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల

2

## దేశానికే తలమానికంగా

# భూ భారతి చట్టం రూపకల్పన

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 3:** దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు.దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని , 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం, 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని, ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు.2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని, భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం, గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు, చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో భూమి సుంకం చెల్లించే సమయంలో రైతులు తమ పేరిట భూములు ఉన్నాయని వివరాలను చెక్ చేసుకునే సౌలభ్యం ఉండేదని, ధరణి చట్టం వల్ల అటువంటి అవకాశం లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూమి అమ్మకాల, కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ, భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు. భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు, స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు.దేశంలో శాంతి భద్రతలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను సాధించిందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడుతుందని మంత్రి అన్నారు.భూముల రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు రైతులు, భూ యాజమానుల నుంచి టోకెన్ అమౌంట్ సేకరించాలని మంత్రి సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల













50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు. భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు, నక్షాలు లేవని, వీటిలో 5 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టి దేశంలోని 5 ప్రముఖ సంస్థల ద్వారా సర్వే చేస్తున్నామని, వీటిలో ములుగుమాడు గ్రామం కూడా ఉందని అన్నారు. డ్రోన్, డిజిపిఎస్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి కొలతలలో ఎటువంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా నక్షా తయారు చేస్తామని అన్నారు. భూ హక్కులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గతంలో సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని, నేడు రెవెన్యూ కోర్టుల ద్వారా అధికారుల వద్ద వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా



క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని, అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే, 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. డ్రోన్, డిజిపిఎస్ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే చేస్తామని, దీని వల్ల ఖచ్చితమైన భూ కొలతలు తీసుకోవచ్చని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ, విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని సిసిఎల్ఏ కమీషనర్ తెలిపారు. ప్రభుత్వమే సర్వే చేయకుండా భూ యాజమాన్యులు కూడా ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసి అనుమతి తీసుకుంటే భూ సర్వే క్రింద నమోదు అవుతుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూలి ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని, ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని, గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రిందసర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు.భూములు సర్వే చేసిన తర్వాతే యాజమాన్య హక్కులు స్పష్టంగా తెలుస్తాయని, భూమి పంచుకునే సమయంలో సర్వే చేసుకోని కారణంగా పట్టాలో ఒక భూమి ఉంటే మనకు కబ్జాలో మరో భూమి ఉంటుందని, నక్షాలు లేని ములుగుమాడు గ్రామంలో సర్వే చేయాల్సిన అవసరం ఉందని గమనించి ఈ ప్రక్రియ చేపట్టామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని, ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ, డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటకు రాజధాని ఉమ్మడి ఖమ్మం

## ప్రతి ఒక్కరిని పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించండి

## వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల



**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ ఫామ్ పంట హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నడుం బిగించారు. మెట్ట ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూల వాతావరణం ఉండటంతో, రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సంబంధిత శాఖ అధికారులకు మంగళవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి రైతుకు ఆయిల్ ఫామ్ మొక్కలు అందించండి అంటూ మంత్రి అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో సాగవుతున్న ఆయిల్ ఫామ్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోవాలనీ. ఇది కేవలం సాగు కాదు, భవిష్యత్తుకు రైతుకు స్థిర ఆదాయం పంటగా మారాలని అన్నారు. రైతులకు ఆయిల్ ఫామ్ యొక్క పంట గురించి వివరించాలని ముఖ్యంగా 25%-%30 ఏళ్ల జీవిత కాలం కలిగిన లాంగ్‌టర్మ్ పంట అని తెలియజేయాలని, ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడి, నీటి వినియోగం, వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు శ్రేష్ఠమైన మార్గం,ప్రభుత్వ ప్రోత్సాహం లాంటి ముఖ్యమైన విషయాలు తెలపాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు రైతులను నేరుగా కలుసుకొని వారిని పామాయిల్ పంట సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, పామాయిల్ పంట గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫామ్ పంటకు రాజధానిగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, యర్ర వసంతరావు, కోటగిరి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి మందిరానికి లక్ష రూపాయలు విరాళం

**భద్రాచలం జూన్ 3 నవభూమి ప్రతినిధి:** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి మంగళవారం నాడు ఒక లక్ష రూపాయలు విరాళముగా అందినది.కీర్తిశేషులు చెరుకూరి సత్యవాణి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు బాబా వారి అన్నప్రసాద సత్రం ముందు వెయ్యదలచిన షెడ్డు నిర్మాణమునకు ఈ విరాళం అందించి నట్లు ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. గత కొన్ని రోజులుగా అన్నదాన సత్రం దగ్గర గురువారంనాడు భోజనానికి లోపల హాలు నిండిన సమయం లో భక్తులు రోడ్డుపై నించుని బారులు తీరి ఉండటం గమనించిన చెరుకూరి మల్లికార్జున రావు విరాళం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి గొర్ల వెంకటేశ్వర్రావు ప్రధాన అర్చకులు శ్రీరామ్ శర్మ, బొల్లా సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- ఇందిరా డెయిరీ ఏర్పాటుపై అధికారులతో సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పనిలేదు
- ప్రతి ఒక్కరికి రెండు గేదెలు





**ఖమ్మం/మధిర, జూన్ 3:** మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ఠ కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేలైన విత్తనాలు, పచ్చిరొట్ట

# ఎరువుల సాగు రైతులకు మేలు

- భూసార పరీక్ష కోసం మట్టిని సేకరించిన డాక్టర్ జంబమ్మ

**బూర్గంపాడు జూన్ 3 నవభూమి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లిబంజర మరియు సోంపల్లి పరిసర ప్రాంతాల రైతుపొలాలను ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి విజ్ఞప్తి మేరకు డాక్టర్ జంబమ్మ అశ్వరావుపేట విశ్వవిద్యాలయం భూసార పరీక్ష నిమిత్తం మట్టిని సేకరించారు. భూసార పరీక్షలతో రైతులకు లాభాలు, భూసార పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలతో ఆ భూములో ఏయే పంటలు వేసుకోవాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలనే విషయాం స్పష్టంగా తెలుస్తుందన్నారు. భూసార పరీక్షలతో పొలాల్లోని ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకల స్థాయిని గుర్తించవచ్చు అదేవిధంగా రసాయన ఎరువులు పై అనవసర ఖర్చులు తగ్గించేందుకు అవకాశం ఉంటుందని, భూమిలో పోషకాలు తక్కువగా ఉంటే వ్యవసాయ అధికారుల సిఫారస్ మేరకు ఎరువుల పరిమాణాన్ని కొంతమేర పెంచి వేసుకోవాలని, భూమిలో పోషకాలు ఎక్కువగా ఉంటే ఎరువులను కాస్త తగ్గించి వేసుకోవాలని దీనిపై స్థానిక వ్యవసాయ అధికారుల సలహా తీసుకోవాలని, జింకు, ఇనుము, మెగ్నీషియం ,బోరాన్ వంటి సూక్ష్మ పోషక లోపాల గురించి కూడా తెలుసుకొని దానికి అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టాలని, దీనివల్ల సాగులో ఎరువుల వాడకం తగ్గడంతో పాటు పెట్టుబడి ఖర్చు తగ్గి ఎరువుల నిరుపయోగం కాకుండా నివారించవచ్చు అలాగే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. అనంతరం బూర్గంపాడు వ్యవసాయవేదిక నందు కొత్త వరి వంగడాలను మినీ కిట్ల రూపంలో అందజేశారు. (డబ్ల్యూ.జి.ఎల్ )44 వెరైటీ వరి వంగడం 140 నుండి 145 రోజుల పంట వ్యవధి కలిగి మధ్యస్థ సన్నగింజ ఉండి హెక్టర్కు 7 నుండి 7.5 టన్నుల దిగుబడి ఇస్తుందనిమరో రకం (డబ్ల్యూ జి ఎల్) 1537 రకం 120 నుండి 125 రోజుల వ్యవధిలో పండుతుందని 7.5 నుండి 8 టన్నుల దిగుబడి హెక్టర్కు ఇస్తుందని ఇది కూడా మధ్యస్థ సన్న గింజలు కలిగి ఉంటుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ. తాతారావు, ఏవో. శంకర్, (ఏఈఓ) సరిత,వైష్ణవి రైతులు గాదె నర్సిరెడ్డి, తోకల అనిత, సీతయ్య కనుకు తదితరులు పాల్గొన్నారు.





# ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**పాల్వంచ జూన్ 3 నవభూమి ప్రతినిది:** పట్టణ పరిధిలో గల ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీలో మంచినీరు సదుపాయం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా పైపు లైన్ పేరుతో కాలనీలోని రోడ్లను త్రవ్వి పూడ్చకుండా ఉండటం మూలంగా కాలనీ వాసులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోజుల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుందన్నారు. కాలనీ వాసులు ఎవరైనా చనిపోతే పూడ్చి పెట్టడానికి స్మశానం కూడా లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, జెట్టి నరసింహ రావు, సలవాడి ఎర్రయ్య, నిట్ట నర్సింహరావు, నక్క సత్యం, గుడివాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమానికి అధికారులకు ఆహ్వానం

## పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి కమిటీ

**ఎటపాక జూన్ 3 నవభూమి ప్రతినిధి:** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జీవ శిలా ధ్వజస్తంభ, మరియు బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పున: ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఎటపాక మండల అధికారులను పురుషోత్తపట్నం గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ పురుషోత్తపట్నం గ్రామంలో, 5వ తారీఖు నుంచి 8వ తారీకు వరకు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఏడవ తారీఖు శనివారం రోజున ఉదయం ఎనిమిది గంటల 40 మూడు నిమిషాలకు విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 8వ తారీఖున ఉదయం 10:30 నుంచి ఆడబిడ్డలు అమ్మవారికి బోనాలు చెల్లించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో ఎక్కువమంది భక్తులు పాల్గొని, స్వామివారి మరియు అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరురారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, అన్నెం జయ చంద్రారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కనున్న గోదావరి

- యుద్ధ ప్రాతిపదికన రాజీవ్ లింక్ కెనాల్ పనులు
- 10లోగా పూర్తిచేయాలని మంత్రి తుమ్మల ఆదేశం
- 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక
- సాగర్ నీటి కంటే ముందుగా గోదావరి జలాలు



**ఖమ్మం మే 3 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలమే లక్ష్యంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రూపుదిద్దుకుంది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ లో కీలకమైన రాజీవ్ లింక్ కెనాల్ పనులు 7.86 కిలోమీటర్ల కెనాల్ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. చివరగా ఒక కిలోమీటర్ కెనాల్ పనులు వారంలో పూర్తి చేయనున్నారు. అశ్వాపురం పంప్ హౌస్ నుంచి మిగిలిన రెండు పంప్ హౌస్ ల ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు రానున్నాయి. మొదటి పంప్ హౌస్ నుండి 2,3 పంప్ హౌస్ ల వరకు మెయిన్ కెనాల్ లో పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించి మరియు లైనింగ్ పనులు పూర్తి చేసి, 3 పంప్ హౌస్ ల నుండి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా నీటిని అందించాలని మంత్రిగారు ఆదేశించారు. సీతారామ పంపుహౌస్‌లు 1, 2, 3 ద్వారా ఖమ్మం జిల్లాలో గోదావరి పరవళ్ళు తొక్కేలా మంత్రి తుమ్మల పనులకు శ్రీకారం చుట్టారు. సీతారామ ప్రాజెక్ట్ మంత్రి తుమ్మల కల... అది పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి పరవళ్ళ తో సస్యశ్యామలంగా మారుతుంది. లక్షలాది ఎకరాల భూములు పసిడి పచ్చల హారం ధరించనుంది. దీంతో మంత్రి తుమ్మల కల సాకారం కానుంది.రాజీవ్ కెనాల్ ద్వారా... 3 నియోజకవర్గాలకు సాగునీరు...రాజీవ్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాలకు సాగు నీరందించేలా పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. గోదావరి జలాల ద్వారా వైరా చెరువు నింపేలా చర్యలు చేపట్టారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలలోని ఎన్ఎస్పి ఆయకట్టుకు నీరును అందించేలా ప్రణాళికలు చేశారు. ఈ నెలలో వరి నార్లు పోసే సమయానికి నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు.వేగంగా యాతాలకుంట టన్నెల్ పనులు...యాతాలకుంట టన్నెల్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ పనులను పూర్తి చేసి సత్తుపల్లి, అశ్వరావుపేట నియోజకవర్గాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీడు భూములు లేకుండా పచ్చని పైర్లతో తులతూగేలా మంత్రి తుమ్మల అహర్నిశలు శ్రమిస్తున్నారు.రెండు నెలల ముందే నీటి విడుదల...రెండు పంటలకు అవకాశం....ఖమ్మం జిల్లా రైతులకు సాగర్ జలాల కంటే రెండు నెలల ముందే గోదావరి జలాలను తీసుకురావాలని దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం పనిచేస్తున్నారు. కాలువలపై అనునిత్యం తిరుగుతూ పనులు పర్యవేక్షిస్తున్నారు. రాజీవ్ లింక్ కెనాల్ మొత్తం 8.86 మీటర్లు ఉండగా ఇప్పటికే 7.86 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశారు. మిగిలిన కిలోమీటర్ పనులు వారంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. రెండు లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతాంగం సుభిక్షంగా రెండు పంటలు వేసేలా అడుగులు వేస్తున్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు చేస్తున్న కృషిని పనుల పురోగతి వెల్లడిస్తుంది. రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఒక పంటకు సరైన నీళ్లు రాని పరిస్థితి నుంచి రెండు పంటలకు నీరు అందేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కెనాల్ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల రాజీవ్ కెనాల్ ( ఏన్కూరు లింకు కాలువ) పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన ఈనెల 10వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యం లేకుండా పనులు శరవేగంగా జరగాలని, 10 తేదీ నాటికి గోదావరి జలాల విడుదలకు సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు.

# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి



అడిషనల్ డీసీపీ ప్రసాదరావు

**ఖమ్మం,క్రైం,నవభూమి, జూన్ 3:** బక్రీద్ పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో కులమతాలకు అతితంగా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ..ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆడర్ ప్రసాదరావు సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పీస్ కమిటీ సభ్యులతో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జిల్లాలో ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అందరూ గౌరవిస్తూ సంప్రదాయలనుపాటించాలని అన్నారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశారని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక కార్యక్రమాల సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి 7 ప్రత్యేక చెక్ పోస్టులు మరియు హెూల్డింగ్ పాయింట్స్ లు ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, సిఐలు కరుణకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, భానుప్రకాశ్ పాల్గొన్నారు.



# మణుగూరు సిఐ నాగబాబుని కలిసిన నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు




**మణుగూరు జూన్ 3 నవభూమి ప్రతినిధి:** మణుగూరు పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు ని నేతాజీ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి నేతాజీ బొమ్మతో కూడిన మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేతాజీ వాకర్స్ క్లబ్ మణుగూరు లో మంచి కార్యక్రమాలు చేస్తుంది అని, నేతాజీ గ్రౌండ్ లో కనీస సౌకర్యాలు ప్రహరీ గోడ నిర్మాణం, ఓపెన్ జిమ్ వంటి వాటి కోసం కృషి చేస్తున్నారని అభినందించారు. మీరు చేసే మంచి కార్యక్రమాలకు పోలీసు తరుపున మా వంతు సహాయ సహకారాలు వుంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సామ శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, వైస్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కోశాధికారి వడ్డాణం రమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ దేశబోయిన తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

### జెఈఈ అడ్వాన్స్‌లో సీటు సాధించిన మనోజ్ కి ఘన సన్మానం

**మణుగూరు జూన్ 3 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లోని బాంబే కాలనీ ఎక్సలెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో చదివినటువంటి ఎల్ మనోజ్ జెఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియా 768 ర్యాంకు సాధించాడు. మంగళవారం ఎక్స లెంట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మనోజ్ కు వారి పాఠశాలలో యాజమాన్యం తరపున ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎండి యూసఫ్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదివిన మనోజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదుగుతున్నందుకు చాలా సంతోషిస్తున్నామని ఈరోజు పాఠశాల ఖ్యాతిని నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిలబెడుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. డైరెక్టర్ ఖాదర్ యాకూబ్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని వారి జీవితంలో గొప్ప స్థాయిలో ఎదగటానికి మేము ఎప్పుడు కష్టపడుతూనే ఉంటామని విద్యార్థుల భవిష్యత్తు మాకు ముఖ్యమని అన్నారు. జానీ మియా ఖాన్ మా పాఠశాల నుండి చాలా మంది విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందిన కంపెనీలలో ప్రభుత్వ ఉద్యోగాలలో వివిధ రాష్ట్రాలలో స్థిరపడటం అలాగనే ప్రస్తుతం మనోజ్ కూడా అదే స్థాయిలో ఉద్యోగం సంపాదించి నిలబడాలని తనని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నామని అన్నారు. మరియు భాను మాట్లాడుతూ ప్రత్యేకించి తల్లిదండ్రుల యొక్క మాట వినడం గురువుని పూజించటం అనేవి తెలుసుకున్న ఏ విద్యార్థి అయినా గొప్ప స్థాయిలో నిలబడటానికి నిలబడతాడని చెప్పుకోవటానికి ఇది ఆదర్శమని ఈ సందర్భంగా ఆ విద్యార్థికి పాఠశాల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యమైన విద్య

# ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం

- ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి
- బడిబాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి. ఓ.సి,లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు ఎవరైతే పిల్లలను పంపించడానికి ఇష్టపడటం లేదో దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు అందించే నాణ్యమైన విద్య గురించి వారికి అవగాహన కల్పించి తల్లిదండ్రుల యొక్క డబ్బు వృధా కాకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి తగిన మరమ్మతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠశాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను



గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు మరియు పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉల్లాసం యాప్ ద్వారా 15 సంవత్సరాల కంటే పైబడిన వయస్సు వారిలో నిరక్షరాశులను గుర్తించి వారికి అభ్యాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు.అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాలు ఎక్కువగా సేకరించిన పాఠశాలలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 100% ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో తులసి,చింత, ఉసిరి, వెలగ, మునగ మరియు కరివేపాకు చెట్లు విస్తృతంగా నాటాలన్నారు. జిల్లావ్యాప్తంగా అజోల్ల, బయోచార్, కంపోస్ట్ ఎరువుల తయారీ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఫామ్ పౌండ్స్ నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మెప్మా పీడీ రాజేష్, జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాదులో ఈనెల 21,22 తేదీలలో

# టియుసిఐ రాష్ట్ర మహాసభలు

**పాల్వంచ జూన్ 3 నవభూమి ప్రతినిది:** జూన్ 21 22, తేదీలలో నిజామాబాదులో నిర్వహించే టియుసిఐ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన పాల్వంచలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా ఈ మహాసభలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను చర్చించి, భవిష్యత్ పోరాటాలు రూపొందించుకునేందుకు ఈ మహాసభ జరుగుతుందన్నారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న సుమారు 20వేల మంది, ఆర్టీషన్ కార్మికులను, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి, కన్వర్షన్ చేయాలన్నారు, ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ చట్టవ్యతిరేకమని, స్టాండింగ్ రూల్స్ ను ఎత్తివేసి, ఏ పి ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలుచేయాలన్నారు, 7ఏళ్ళు గడుస్తున్నా ఆర్టీషన్ కార్మికులు ఎలాంటి ప్రమోషన్స్ ఇవ్వలేదన్నారు,తక్షణమే 20వేల మంది ఆర్టీషన్ కార్మికులకు ప్రమోషన్స్ వర్తింప చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకి కనీస వేతనం 26వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలని, కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కనీస పెన్షన్ 9,000 వేల రూపాయలు ఇవ్వాలనీ, హమాలి గ్రామపంచాయతీ, ఆటో మోటార్ కార్మికులు, కేజీబీవీ, స్కీం వర్కర్లైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం తదితర రంగాల కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలైన మున్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రులు, కలెక్టర్ ఆఫీసులలో పనిచేస్తున్న గార్డెన్ వర్కర్స్, తదితర రంగాల కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో10 నుండి20 మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు,96 శాతం ప్రాపర్టీ ట్యాక్సీ వసూలు చేసిన జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తున్నది మున్సిపాలిటీల ఆదాయాన్ని నేరుగా ప్రభుత్వమే తీసుకొని జీతాలు ప్రభుత్వమే చెల్లిస్తే ప్రభుత్వం మీద బడ్జెట్ ప్రభావం పడదని, ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయం పై జిల్లా ఉన్నతాధికారులు, ముఖ్యంగా ఈ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులైన మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్, సహాయ కార్యదర్శులు నుప భాస్కర్, పి సతీష్, కోశాధికారి పాయం వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు, మల్లెల వెంకటేశ్వర్లు, మల్సూర్, వేముల గురునాథం, మిట్లపల్లి రాజేందర్, సుందర్, రాజశేఖర్, వేల్పుల రమేష్ పాల్గొన్నారు.



## వృధాగా వెళ్తున్న నీటిని వినియోగంలోకి తేవాలి



**గార్ల, నవభూమి,జూన్ 3:** గార్ల మండలం లోని పాకాల ఏరుతో పాటు మండలం పరిధిలోని వాగులు, వంకల ద్వారా వృధా పోతున్న నీటిని వినియోగం లోకి తీసుకొని రావాలని మండల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి అందించిన వినతి పత్రం ప్రతులను మంగళవారం స్థానిక విలేఖరులకు అందించారు. దేవాదుల, సీతా రామ ప్రాజెక్ట్, మున్నేరు ద్వారా గార్ల పెద్ద చెరువు తో పాటు మండలం పరిధిలోని చెరువులు, కుంటలకు సాగు నీటి అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. మున్నేరు నుంచి వృధాగా సముద్రం లోకి పోతున్న నీటిని నిలిపేందుకు ముల్కనూరు సమీపంలోని పాకాల ఏటిపై చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలని, దీంతో మండలం సస్యశ్యామవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రావూరి వెంకట్రామయ్య, సురపురెడ్డి వెంకట్ రెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, ఆళ్ళ సాంబశివరావు, గార్ల మాజీ జడ్పీ టీ సి జాటోతు ఝాన్సీ లక్ష్మి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీఐజీగా పదోన్నతి పొందిన కిషోర్‌కు సత్కారం



**గార్ల, నవభూమి, జూన్ 3:** ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ జిల్లా ఎస్పీ గా విధులు నిర్వహిస్తూ డిఐజి గా పదోన్నతి పొందిన గార్ల మండలం అంజనా పురం గ్రామానికి చెందిన బానోతు జుగల్ కిషోర్ ను గార్ల మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్ లాల్ తో పాటు పలువురు ఘనంగా సత్కరించారు. మంగళవారం అంజనా పురం గ్రామానికి వచ్చిన జుగల్ కిషోర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అనుభంధ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు సాయి కుమార్, రాజేష్, మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలుక మందు తాగి వివాహిత ఆత్మహత్య

**గార్ల, నవభూమి, జూన్ 3:** విపరీతంగా వస్తున్న కడుపులో నొప్పి తాళలేక ఎలుక మందు తాగి వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గార్ల మండలం పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని దేశ్యాతండాలో మంగళవారం జరిగింది. గార్ల పోలీసుల కథనం ప్రకారం కారేపల్లి మండలం గుడితండాకు చెందిన చిట్టెమ్మ (31)కు దేశ్యాతండా నివాసి వినోద్ కుమార్ తో గత నాలుగేళ్ల క్రితం వివాహం కాగా వీరికి కూతురుకి జన్మనిచ్చింది. చిట్టెమ్మ గత కొంత కాలంగా కడుపులో నొప్పి తో బాధపడుతుంది. ఎన్ని మందులు వాడినా నయం కాకపోవడం తో జీవితం పై విరక్తి చెందిన ఇంట్లో ఎవరూ లేని సమయంలో గతనెల 30వ తేదీన తన ఇంట్లో నిల్వ ఉంచిన ఎలుక మందు చిట్టెమ్మ సేవించి వాంతులు చేసుకోవడం తో వినోద్ కుమార్ వైద్య చికిత్స కోసం ఖమ్మం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ మృతిచెందింది. చిట్టెమ్మ తండ్రి అజ్మీర లాక్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల ఎస్ఐ రియాజ్ పాష తెలిపారు.

# ట్రైబల్ మ్యూజియం విజయోత్సవ సభ

### ◆ పాల్గొన్న ఐటీడీఏ పీవో బి రాహుల్





**భద్రాచలం జూన్ 3 నవభూమిప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 వసంతాలు దాటి 12 వసంతాలలోకి అడుగుపెట్టి తెలంగాణ వేడుకలు ఏ విధముగా జరుపుకున్నామో గిరిజన మ్యూజియం ప్రారంభించి 45 రోజులలో సందర్శకుల తాకిడిని చూసి విజయోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు రాత్రి గిరిజన మ్యూజియం ప్రాంగణంలో ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఏర్పాటు చేసిన మ్యూజియం విజయోత్సవ సభ కార్యక్రమంలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం ప్రారంభించి 45 రోజులు అయింది అని ప్రజల ఆదరణ చూసి మ్యూజియంను కొత్త హంగులతో చూపారులకు ప్రతిబింబించేలా మ్యూజియం పరిధిని పెంచి పర్యాటకులకు ఆహ్లాదం అనుభూతి కలిగేలా తయారు చేయడానికి ప్రణాళికల రూపొందిస్తామని అన్నారు. మ్యూజియం అభివృద్ధి చేయడానికి నా ఒక్కడి కృషి మాత్రం కాదని అందరి సలహాలు సూచనలు తీసుకొని మ్యూజియంలోని కళాఖండాలు మరియు మట్టి ఇల్లులు బోటింగ్ పాయింట్ బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా కొత్త హంగులతో మ్యూజియంను రూపొందించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా మన మ్యూజియమును ఉదయం నుంచి సందర్శించేలా చేసి వారం పది రోజుల్లో అద్భుతమైన టూరిజం స్పాట్గా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఇతర దేశాలలో ఉన్న అనగా బీహార్ మధ్యప్రదేశ్ ఇండోర్ లో ఉన్న మ్యూజియంలు ఏ విధంగా పేరు గడించాయో ఆ స్థాయికి ఐటిడిఏ గిరిజన మ్యూజియమును తీసుకురావడానికి మా వంతు కృషి చేస్తున్నానని అన్నారు. ఐటీడీఏ మ్యూజియం ఇంత అందంగా రూపొందించడానికి ఐ టి సి మరియు నవభారత్ సంస్థ వారు సోలార్ ప్యానల్, సీసీ కెమెరాలు, క్రీడా పరికరాలు గ్రామపంచాయతీ తరుపున సిబ్బంది మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ ప్రాంగణంలో అందమైన గిరిజన మ్యూజియం ఏర్పాటు కావడానికి కృషి చేశారని, త్వరలో గిరిజన కల్చర్ కు సంబంధించిన చరిత్ర మరియు కోయ భాష పైన అధ్యయనం చేసి తప్పనిసరిగా డిస్ప్లే బోర్డులు ప్రదర్శిస్తామని, రాబోయే ఆరు నెలల్లో తప్పనిసరిగా ఈ మ్యూజియం పేరు ఖండాంతరాలకు తెలిసే విధంగా చర్యలు చేపడుతామని అన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు తిలకించారు. మ్యూజియం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన అధికారులకు, సిబ్బందికి అభినందిస్తూ మెమొంటోలు అందించారు. ట్రైబల్ మ్యూజియం నిర్మాణానికి కృషిచేసిన పిఓ కు యూనిట్ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, రిటైర్డ్ ఈ ఈ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, డి ఈ హరీష్, టీఎ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇన్చార్జి వీరాస్వామి మరియు ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం..రోజుకో ప్రమాదం

**అన్నపురెడ్డిపల్లి జూన్ 3 నవభూమి:** మండలంలో అబ్బుగూడెం నుండి సీతాయిగూడెం వరకు ఆర్ అండ్ బి శాఖ కొత్తగా నిర్మించిన రోడ్లు కుంగిపోవటంతో నెలలో 10 యాక్సిడెంట్లు జరగటం నియోజకవర్గంలో సంచలనం సృష్టిస్తుంది. అబ్బుగూడెం పరిధిలోని మంగళవారం నాడు దమ్మపేట మండలంలోని గతంలో ముష్టిబండ గ్రామానికి చెందిన రాసూర్ నాగలక్ష్మి భర్త రాజులు కలిసి కొత్తగూడెం హాస్పటల్ కి వెళ్లే క్రమంలో ఇటువంటి ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు మీడియా ముఖంగా తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యానికి రోజుకో ప్రమాదం జరుగుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని, కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుటకే అధికార యంత్రాంగం పనిచేస్తుందని, లాభాల కోసమా! ప్రాణాలు తీయడం కోసమా! బీటీ రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయంటూ గ్రామంలో భారీ స్థాయిలో విమర్శలు కొనసాగుతున్నాయి. మండలంలోని ఓ రాజకీయ నాయకుడు అండతో నాసిరకం బీటీ రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ కు అధికారులు అన్ని రకాల సహాయ సహకారం అందిస్తున్నారని, నీటి ప్రవాహం ప్రదేశాలలో లాభాల కోసం పోశారా! ప్రాణాలు తీయడానికి పోశారంటూ? విమర్శలు వినిపిస్తున్నాయి. మార్గాలు ఏర్పాట్లు చేసిన ప్రదేశంలో బీటీ రోడ్డు కుంగి పోవడంతో గుంతలు పడినట్లుగా ద్విచక్ర వాహనదారులకు గానీ, పాదచారులకు గాని తెలియటం లేదని, అందువల్లనే ఇటువంటి ప్రమాదాలు తరచుగా చోటు చేసుకుంటున్నాయని ఎన్ని వార్తల రాసిన అధికార యంత్రాంగం స్పందించే పరిస్థితి కనిపించడం లేదని, ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటూ విమర్శలు భగ్గు మంటున్న ప్రజలు ప్రాణాలు తీయడం కోసమే రోడ్డు నిర్మాణాలు మండల పరిధిలోని అబ్బుగూడెం నుండి సీతాయిగూడెం వరకు కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన బిటి రోడ్డు నిర్మాణం సామాన్యుడు ప్రాణాలు తీయడం కోసమే బీటి రోడ్డు నిర్మాణం కొనసాగిందని అధికారులు సైతం అంగీకరిస్తున్నారని తరచుగా ప్రమాదాల జరిగినప్పటికీ స్పందించకపోవడం గల కారణం అదే అంటూ ఒప్పుకుంటున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయని ఇటువంటి అధికారులను తక్షణమే విధుల నుండి బహిష్కరించాలని గ్రామాలలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికార యంత్రం బీటు రోడ్డు నిర్మాణం నాశీరకం నిర్మించినప్పటికీ అధికారులు మాత్రం మా పరిధి కాదుక్వాలిటీ కంట్రోల్ వారు చూసుకుంటారని మాట దాట వేయటం సర్వసాధారణమైందినిజానికి నిర్మాణం జరిగే సందర్భంలో అధికార యంత్రాంగం తప్పనిసరిగా విధులు నిర్వహించాలని అటువంటి ప్రదేశంలో వర్కు సంబంధించిన అధికార యంత్రాంగం పనిచేయాలని రోడ్డు నిర్మాణం జరిగే సందర్భంలో అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించి తూతూ మంత్రంగా పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం సర్వసాధారణం గా జరిగిందని అందువల్లనే తరచుగా ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నా యని అధికార యంత్రాంగం పై మండిపడుతున్నారు ఎన్ని వార్తలు రాసిన మాకేంటి అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న వైనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలంలోని అబ్బుగూడెం నుండి సీతాయిగూడెం రహదారిపై అనేక కథనాలు పలు పత్రికలలో ప్రచురించినప్పటికీ మాకు ఏమీ కాదులే ! మాపై అధికారులు మాకు అండగా ఉన్నారుమమ్మల్ని ఎవరు ఏమి చేయలేదు ? ఎవరు ప్రాణాలు పోతే మాకేంటి మాకు జీతభత్యాలు వస్తున్నాయి కదా ! ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు మేము ఇంతే మా పని ఇంతే! అన్న ధీమాతో ఆర్ అండ్ బి శాఖ, అధికారులు విధులను నిర్వహిస్తున్నట్లు స్పష్టత కనిపిస్తుందిఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై, అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలని వీరిని పూర్తిగా విధుల నుండి బహిష్కరించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.







## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



**ములకలపల్లి జూన్ 3 నవభూమి:** పంటల సాగులో నాణ్యమైన విత్తనం అందించాలని గుర్తించి జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ 2025 సంవత్సరానికి గాను నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జూన్ 2వ తేదీన ప్రారంభించబడినది. ఈ పథకంలో భాగంగా మండల కేంద్రంలో రైతు వేదికలో ఎంపిక చేయబడిన రైతులకు నాణ్యమైన విత్తనం అందజేయడం జరిగినదని మండల వ్యవసాయ అరుణ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగాంజలి ఈ నాణ్యమైన విత్తనాల్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయ్యే విత్తనాల్ని తోటి రైతు సోదరులకు తక్కువకి అందజేయాలని మరియు ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వబడతాయని తెలియజేసినవారు. ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాలలో విత్తనం స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం అని రైతు సోదరులు ఈ నాణ్యమైన విత్తనాన్ని సాగు చేసేటప్పుడు కొన్ని మెలకువలు పాటిస్తే అదే విత్తనాన్ని కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు తెలియజేశారు. అదేవిధంగా విత్తనాలు శిలీంద్ర నాశిని మందులతో విత్తన శుద్ధి చేయబడినవి కావునవని విత్తనాలు ఆహారంగా వాడకూడదు మరియు విత్తనాన్ని ఇతర రకం విత్తనాలతో కలపరాదు అని తెలియజేశారు. ములకలపల్లి మండలంలో 12 రెవెన్యూ గ్రామాలకు గాను 12 వరి రకం వి జి ఎల్– 44 సిద్ధి 10 కేజీల సంచులు మరియు 24 పెసర రకం ఎం జి జి –295 మూడు కేజీల సంచులు రైతులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగాంజలి,వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్, రమేష్, రాహుల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రాముల వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన నరేష్ రెడ్డి

**తిరుమలాయపాలెం నవ భూమి జూన్ 03** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత రామా సహాయం నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం రాముల వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు ముఖ్యంగా తిరుమల పాలెం మండలం కావాలని పచ్చని పాడిపంటలతో రైతులు వర్ధిల్లాలని కోరుకున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రజల పరిపాలన మరింత సుభిక్షంగా చేయాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు



## రైతులకు తమ భూములపై
# న్యాయబద్ధమైన హక్కులు కల్పిస్తాం

◆ **రైతులకు తమ భూములపై న్యాయబద్ధమైన హక్కులు కల్పిస్తాం**

**ఇఎర్రుపాలెం,నవభూమి,జూన్ 3:** భూభారతి చట్టం ప్రజలు సాధించిన విజయమని రైతులకు భూమిపై ఉన్న న్యాయ బద్ధమైన హక్కులను కొలిసి అప్పగిస్తామని మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో మంగళవారం భూభారతి సర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగాడిప్యూటీసీఎంభట్టి విక్రమార్క ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ టిఆర్ఎస్ నేతలు వారి అనుచరుల కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని భూ సమస్య లన్నీ ధరణి2020తోనే వచ్చాయన్నారు. రెవెన్యూవ్యవస్థఅస్తవ్యస్తమైనదిఅన్నారు. పార్ట్ బి లోని భూములు అర్హులకు అప్ప గిస్తాం.ఇకనుంచి అసైన్ కమిటీ సమావేశా లు నిర్వహిస్తామనితెలిపారు.దేశచరిత్రలో అరుదైన చట్టం భూభారతి అని రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులుగుర్తించిఎటువంటి ఇబ్బందు లు లేకుండా చేయడమే ఈచట్టం లక్ష్యం అనిడిప్యూటీ సీఎంభట్టివిక్రమార్క అన్నా రు.తెలంగాణ రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలకి భూభారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారంచూపిస్తామని,ఇప్పటి వరకు రైతులు తమ భూసమస్యల కోసం రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయారని ఇకపై ఆ పరిస్థితి ఉండదని రైతులకుభరోసాఇచ్చారు.రాష్ట్ర ప్రజలకు ధరణి సమస్యల నుంచి విముక్తి కల్పించాలనిలక్ష్యంతోరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు.రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భూ సమస్యల పరిష్కారం కోసంవివిధరాష్ట్రాల్లోపర్యటించి చారిత్రా త్మక చట్టాన్ని మన ముందుకు తీసుకు వచ్చారని తెలిపారు.భూభారతి చట్టాన్ని రూపొందించిన రెవిన్యూ మంత్రి ఖమ్మం జిల్లావాసి కావడం గర్వకారణంఅన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెచ్చిన 3 భూచట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాం లోనే వచ్చాయని అన్నారు.వాటి ద్వారా రాష్ట్ర రైతులకు,ప్రజలకు వారి భూమిపై భరోసాఉండేదిఅన్నారు.టిఆర్ఎస్ ప్రభు త్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులనుకాలరాసిందని,అసలు రైతును ఆగంఆగంచేసిందనిభూమికి సంబంధించి నసమస్యలన్నీధరణితోనేవచ్చాయన్నారు.టిఆర్ఎస్ నాయకులువాళ్లకు కావాల్సిన వ్యక్తులకుభూములుకట్టబెట్టితిరిగిసవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు.పది ఎకరాల భూమి ఉంటే 17ఎకరాలకుపాస్బుక్కులు ఇచ్చారు.భూములు లేకుండానే వందల ఎకరాలకు పాస్ పుస్తకములు ఇచ్చిన చరిత్రటిఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపా రు.ఎన్నికలముందు పిసిసిఅధ్యక్ష హోదా లో రేవంత్ రెడ్డి భారీ సభలు నిర్వహిస్తూ, మరోవైపు సిఎల్పీ నేతగా తాను పీపుల్స్ మార్చ్ పాదయాత్రసందర్భంగా చెప్పినట్టు గా ధరణిచట్టాన్ని బంగాళాఖాతంలో వేసి ప్రజలకు అనువైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాఅన్నారు.భూ సంస్కరణల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేద లకు పంచింది.దానినిబిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బిలో ఎటువంటి విచారణచేయకుండా పెట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు.తిరిగి ఆ అసైన్డ్ భూము లన్నిటినివిచారించి అర్హులైన హక్కుదారు లందరికీ భూపట్టాలుఇచ్చి వారి భూమిలో కూర్చోబెడతాంఅని తెలిపారు.భూమిలేని పేదలకు సాగుభూమి,ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూభారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తున్నామని అన్నారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్అనిఅన్నారు. ధరణితో అభద్రతభావానికిగురైనరైతుల కుప్రజాప్రభుత్వంభూభారతిచట్టం2025 ద్వారా న్యాయంచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 413 గ్రామాలకు ఎటువంటి నగషా కానీ,ఇతర రికార్డులు గాని లేవని వాటిలో ఐదు గ్రామాలను పైలెట్ గ్రామాల గా తీసుకొని ఆగ్రామాల్లోఉన్నభూసమస్య లనుపరిష్కరిస్తున్నామనితెలిపారు.రెవె న్యూ వ్యవస్థకి నగిషాను బైబిల్,కురాన్, భగవద్గీతగా భావించాలని అన్నారు.గత ప్రభుత్వం రైతుబంధు కోసం కొన్ని లక్షల ఎకరాలభూములకుఅన్యాయంగా రికార్డు లు సృష్టించారని అన్నారు.ఈ భూభారతి సర్వే ద్వారా రైతుకు భూకమతంలో ఒక నెంబర్ కేటాయించి ఈ నెంబర్ కొడితే ఆ రైతుకుఉన్నపొలంఎంతోవస్తుందనిఅన్నా రు.ప్రతి రెవెన్యూగ్రామానికి ఒక విఆర్ఓని నియమించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కొద్దిరోజుల్లోనేవారురానున్నారనితెలిపారు.మీ భూములకు రెవెన్యూ అధికారికాపలాదారుడుగా ఉండే విధంగా చేస్తామనిరైతులకు భరోసాఇచ్చారు.వ్యవ సాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూభూసమస్యలకుశాశ్వత పరి ష్కారంకోసం ఏర్పాటుచేసిన భూభారతి చట్టంఎంతో గొప్పదని అన్నారు.రైతుకు నికాసైన భూరికార్డులుతయారు చేయడ మే భూభారతి లక్ష్యం అని అన్నారు.భూ భారతి చట్టం త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.గత 17 నెలలుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో, లాఅండ్





ఆర్డర్లోముందుదన్నారు.ప్రజలకు ఉపయోగపడే పథకాలకుడబ్బులు కేటా యించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.గ్రామాల్లో పథకాలుఅమలు చేసే టప్పుడు పేదలకు న్యాయం జరగాలని అన్నారు.గత పది సంవత్సరాలు పాటు అసైన్మెంట్ కమిటీలు జరగకపోవడంతో అనేక రకాల భూ సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు.ఆబాది భూమిని సర్వేచేసేఅవకాశంకొత్తచట్టం కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించిగ్రామసభలోఎవరు భూములు అమ్మారు,భూ రికార్డుల్లో జరిగిన మార్పు లను గ్రామసభ ద్వారావివరించే అవకాశా న్ని భూభారతిచట్టంకల్పిస్తుందని తెలిపా రు.భూభారతి చట్టం ప్రజలు సాధించిన విజయం,రైతుల భూమికి ఉన్న న్యాయ బద్ధమైనహక్కులనుకొలిచిఅప్పగిస్తామని పైలట్ ప్రాజెక్టుకింద సర్వే చేపడుతున్నా మంటే గ్రామం అంతా కదలి వచ్చిందని, దీనిని బట్టి అర్థమవుతుంది ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప కీర్తి రాబోతుందని స్పష్టం చేశారు.భూభారతి చట్టం మన అందరిదీ,అవగాహన చేసు కోవాలిపదిమందికి వివరించాలిఅన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్,ల్యాండ్ సెటి ల్మెంట్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్,జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్,అండ్ సర్వే జాయింట్ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి,ఆర్డీవోనరసింహారావు, వైరాఎమ్మెల్యే రామదాసునాయక్,మండ ల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధా కర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,గంటా శ్రీనివాస రావు,తాసిల్దార్ మన్నె ఉషా శారద,ఎంపీ డీవో బి సురేందర్,వివిధ హోదాలలోఉన్న జిల్లా రెవెన్యూ,పోలీస్అధికారులు,కాంగ్రె స్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

### ఆశా కార్యకర్తల సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి



**జూలూరుపాడు, జూన్ 03 (నవభూమి ప్రతినిధి)** మండల ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో వుండాలని సమయ పాలన పాటించాలని జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ జయలక్ష్మి ఆదేశించారు. మంగళ వారం ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆమె వైద్య సిబ్బందికి పలు రకాల సూచనలు చేశారు.వర్షాకాలం వచ్చిందని తరుణ వ్యాధులు సంభవిస్తాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలను కాపాడటానికి వైద్య సిబ్బంది సమాయత్తం కావాలని సూచించారు. వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా హాజరై విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆరోపణలు వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ తేజస్వి సి హెచ్ ఓ రామకృష్ణ హెల్త్ సూపర్ వైజర్ రత్న కుమార్, హెచ్.వి రాధికా, ప్రియదర్శిని,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ ఏ ఎన్ ఎం లు ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

# కీర్తి రత్న అవార్డు అందుకున్న డాక్టర్ మద్దిశెట్టి

### జాతీయ స్థాయిలో 48 అవార్డులు సొంతం

### కేంద్ర ప్రభుత్వ అవార్డుకై పరుగులు...



**జూలురుపాడు, జూన్ 03 (నవభూమి ప్రతినిధి)** విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించి జాతీయ స్థాయిలో 48 పైగా అవార్డులు సొంతం చేసుకొని మరొక అవార్డ్ కీర్తిరత్న పురస్కారాన్ని అందుకొని ఆదర్శంగా నిలుస్తున్నారు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరావు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాకు చెందిన శ్రీ గౌతమేశ్వర కళా సేవా సంస్థ రి. నెం.283/2021,మంథని వారి 5వ వార్షికోత్సవ వేడుకలను పురస్కారించుకొని విద్యా రంగంలో అసమాన ప్రతిబా పాటవాలు ప్రదర్శించి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగు పూలను పూయించిన విద్యారంగ కర్షకుడు,సౌమ్య శీలి,మానవతావాది. మంథని పట్టణంలోని గత ఆదివారం సంస్థ అధ్యక్షులు డాక్టర్ దూడపాటి శ్రీధర్ అధ్యక్షతన జానకిరామ కళ్యాణ మంటపం లో జరిగిన సన్మాన సభలో డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరావును కీర్తిరత్న అవార్డు పాటు బంగారు కంకణం తొడిగి దుశ్శాలువా తో ఘనంగా సత్కరించారు.తనను సత్కరించిన కళా సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మరొక అవార్డు సాధించిన డాక్టర్ మద్దిశెట్టిని మిత్రులు, శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థులు అభినందించారు.త్వరలో కేంద్ర ప్రభుత్వ జాతీయ అవార్డు పొందాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన సభలో ప్రముఖ కవి,విమర్శకులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్,ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ పెంట రాజేష్,రచయిత,పారిశ్రామికవేత్త ఒమర్ ఏజాస్ ఖాన్, ప్రముఖ పర్యావరణవేత్త పిట్టల రవిబాబు,ప్రముఖ కవి,సమీక్షకులు పొర్ల వేణుగోపాలరావు,ప్రముఖ కవయిత్రి అనుశ్రీ గౌరోజు,జే.వి.రాజు,విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా,మేడగోని రాజమౌళి గౌడ్,ప్రజా వైద్యులు,విశ్వశాంతి అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్.కె. అన్వర్,56 సార్లు రక్తదాత కోదాటి ప్రవీణ్, సేంద్రియ వ్యవసాయ పరిశోధకులు యాదగిరి శ్రీనివాస్,పాకశాస్త్ర నంది అవార్డు గ్రహీత కర్నే రాజు,వ్యాఖ్యాత శ్రీధరాచార్యులు,యనమండ్ర వరలక్ష్మి,జాతీయ మహిళా అధ్యక్షురాలు మణి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దాం

- అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు
- కంపెనీ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జీఎంలతో సీఎండీ బలరామ్ సుదీర్ఘ సమీక్ష




**కొత్తగూడెం జూన్ 3 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధనకు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. భూగర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని, జనరల్‌మేనేజర్‌సి.పి.పి.ఎ.మనోహర్ పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం

**జూలూరుపాడు, జూన్ 03 ( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ 2020 పేరుతో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ తప్పుల తడకగా ఉందని రైతు ప్రమేయం లేకుండా అనేక భూ సమస్యలలో చిక్కుకున్నాడని దానిని బంగాళా ఖాతంలో కలుపుతామని గత శాసన సభ ఎన్నికల సందర్భంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాని స్థానంలో ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజున ఆర్ ఓ ఆర్ 2025 భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రవేశ పెట్టింది.దానిలో బాగంగా ఈ నెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసింది.దానిలో బాగంగా మండల తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు మొదటి రోజు కరివారిగూడెం రెవెన్యూ పరిధిలోని కొమ్ముగూడెం,కాకర్ల రెవెన్యూ పరిధిలోని నల్లబండబోడు గ్రామాలలో ప్రారంభమయ్యాయి.కొమ్ముగూడెం గ్రామంలో 53,నల్లబండబోడు గ్రామంలో 30 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల వద్ద అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారాలలో పూరించి ఇవ్వాలని తెలిపారు.




ఏరోజు కా రోజు ఆన్ లైన్ లో నమోదు చేస్తారు. వెంటనే రశీదు సైతం ఇస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల వివరాలు ముందుగా తెలియ పరుస్తున్నామని రైతులు పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.కొమ్ముగూడెంలో జరిగిన సదస్సులో తహశీల్దార్ శ్రీనివాస్, నల్లబండ బోడు గ్రామంలో ఆర్ ఐ ఆది నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతోనే ఆశించిన దిగుబడులు

**ఖమ్మం -నవభూమి:** నాణ్యమైన విత్తనాలతోనే ఆశించిన దిగుబడులు సాధించవచ్చని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి హరినాథ్ బాబు, కూసుమంచి డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు బి.సరిత అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ విశ్వవిద్యాలయం సరఫరా చేసిన క్వాలిటీ విత్తన సంచులను ఏడిఏతో కలిసి చైర్మన్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని సాగు చేసుకోవడం ద్వారా పది నుంచి పదిహేను శాతం అధికంగా దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు.విత్తనాలను సాగు చేసుకునే సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేపట్టాలన్నారు. ఇతర వాణిజ్య పంటలకు సంబంధించిన విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన సమయంలో డీలర్ల వద్ద తీసుకున్న బిల్లులను పంట చేతికి వచ్చేవరకు భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు మురళి రంగారావు, మహేశ్, మండల వ్యవసాయ శాఖ



అధికారి ఉమా నగేశ్, ఏఈఓలు వంశీ, ఆదర్శ్, కావ్య, హిమబిందు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సమాజానికి అహ్మద్ చేస్తున్న సేవలు అభినందనీయం



**పాల్వంచ జూన్ 3 నవభూమి ప్రతినిధి:** సమాజానికి అహ్మద్ చేస్తున్న సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్ అన్నారు. మంగళవారం నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ జన్మదినం సందర్భంగా పాల్వంచ పట్టణం లోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో అహ్మద్ తో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ అహ్మద్ సేవలు అభినందనీయం అన్నారు. గత 31 సంవత్సరాలుగా నిర్విరామంగా అనేక కార్యక్రమాలు చేస్తున్న అహ్మద్ సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. నేటి యువత అహ్మద్ సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యం.డి. మంజూరు, సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, చిమ్మి నాయుడు, వేలాద్రి, అహ్మద్, జాకీర్, రామనాయుడు, ఓం ప్రకాష్, సక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు. అహ్మద్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులుఎస్.జె.కె.అహ్మద్ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు చరవాణి, సామాజిక మాధ్యమాల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలంగాణ కార్మిక శాఖ మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, రహమత్ నగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ సిఎన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వెంకటకృష్ణ, టి.ఎల్.సి.ఏ న్యూయార్క్ అధ్యక్షుడు రామ్ శెట్టి సుమంత్, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు అశ్వకుల్ల ఖాన్ మనవడు షాదాబుల్లాఖాన్, కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు తదితరులు ఉన్నారు.

# రాజీవ్ వికాస్ పథకంలో తెనుగోల్లు కులానికి న్యాయం చేయాలి




**ఎర్రుపాలెం,నవభూమి, జూన్ 3 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసానికి మండలంలోని తెనుగోలు బిసి డి కులానికి అవకాశం కల్పించాలని కులసంఘం నాయకులు మల్లెలలక్ష్మణరావు,కడియం శ్రీనివాసరావు,సూరంశెట్టి భాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ కు వినతిపత్రంఅందించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మండల పరిధి లోని అనేక గ్రామాల్లోని తెనుగోలు కుల యువతఎంతో ఆశతో రకరకాల యూనిట్ ల కొరకుదరఖాస్తులుచేసుకున్నారని తెలి పారు. అయినా కూడా తెనుగోలు కులానికి ఒక్క యూనిట్ కూడా మంజూరి కాలేదని అన్నారు.తెనుగోలు కులంలోని నిరుద్యోగ యువత తమకేఎందుకు ఇలా జరిగిందని ఆవేదనచెందుతున్నారనిఅన్నారు. అర్హత కలిగి రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న తెనుగోలునిరుద్యోగ యువత కు అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట సాంబశివ రావు, పసుపులేటి వెంకటనారాయణ,ఎం శ్యాం ప్రసాద్,పసుపులేటి మహేష్,శివ,కామిశెట్టి పవన్ కుమార్,శ్రీపాలిశెట్టి శ్రీనివాసరావు తదితర రాజీవ్ యువ వికాస్ పథక దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు సాగు చేసే ఎస్సి రైతులకు అవగాహన

**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 3:** ఉద్యాన పంటలు సాగు చేసే ఎస్ సి రైతులకు ఉద్యాన విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో బుధవారం రఘునాధపాలెం మండలంలోని వి వెంకటాయపాలెం గ్రామంలోని రైతు వేదికలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేసినట్టు పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి తెలిపారు. ఈ సదస్సులో రాయితీ విత్తనాలు, జీవ సంబంధిత ఎరువులు ఇమానున్నట్టు తెలిపారు. ఆసక్తి గల రైతులు సదస్సులో పాల్గొనాల్సిందిగా కోరారు.

# ప్రజలకు మేలు చేసే చట్టమే భూభారతి






**దమ్మపేట జూన్ 3 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారు. భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు భూస్వాములు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొందింది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించబడతాయి గత చట్టం వల్ల నష్టపోయిన వారు. అన్యాయానికి గురైన వారు. తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చు వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమం భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం రాచూరుపల్లి నాచారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అవగాహన సదస్సులలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భూభారతి రెవెన్యూ చట్టం యొక్క విధివిధానాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా మల్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వాణి, ఆర్ఐలు వీరస్వామి, భిక్షమయ్య, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, పిఏసీఎస్ చైర్మన్ ఎల్లిన రాఘువరావ, జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, శ్రీరాముల ప్రసాద్, సోయం మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను సాధించిన నాయకుడు కేసీఆర్

**రామవరం, -నవభూమి:** ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర మరువలేనిదని కొత్తగూడెం శాసనసభ్యుడు, సీపీఐ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎత్తుగడలు, ఆయనకున్న వాక్ చాతుర్యంతో హింసాయుత సంఘటనలకు తావు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ప్రగతి మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర సాధన సమయంలో కేసీఆర్ కు వెన్నుండి నడిపించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్, ప్రొఫెసర్ కోదండరాం, విద్యాసాగర్, మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక లోకం, కర్షక లోకం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వయోభేదం, లింగ బేధం లేకుండా కలిసి కొట్లాడం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. నాడు సకల జనుల సమ్మెలో 42 రోజుల పాటు పాల్గొని తెలంగాణపై వారికున్న మక్కువను చూపెట్టుకున్నట్లు తెలిపారు. తాను శాసనసభ్యుడిగా గెలిచానంటే అంటే అది సింగరేణి కార్మికుల దయే అన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం కామ్రేడ్ శేషగిరిరావు, కొమురయ్య, విఠల్ రావు చూపెట్టిన మార్గంలోనే తాను పోరాడుతానని తెలిపారు. స్నేహంగా ఉన్నామని నోరు మూసుకుని ఉండం తెలంగాణకు ఆర్థికపరమైన సంక్షోభం ఎప్పుడూ కూడా లేదన్నారు. మనది ధనిక రాష్ట్రం, కానీ డబ్బులు చేతుల్లో లేవు, ఆస్తులు రూపంలో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయలేకపోతుంది. వారి సహాయంతో తాము గెలిచాం, మా సహాయంతో వారు గెలిచారు. స్నేహం స్నేహమే. స్నేహంగా ఉన్నామని నోరు మూసుకుని ఉండం. ప్రశ్నిస్తాం.. ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. అనంతరం ఉత్తమ కార్మికుడిగా ఎన్నికైన ఆర్ సి హెచ్ పి కి చెందిన జక్కుల గట్టయ్యను సింగరేణి యాజమాన్యంతో కలిసి ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, ఎస్ ఓ టు జి ఎం జీ. వి కోటిరెడ్డి, ఇంజినీర్ కె.సూర్యనారాయణ రాజు, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, ఆర్ సి హెచ్ పి ఎస్ ఈ.కరిముల్లా, క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, ఐ ఈ డి డి వై జీఎం యోహాన్, డివైపిఎం శివకేశవరావు, మురళి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వట్టికొండ మల్లికార్జున్ రావు, ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిపిఐ సాబీర్ పాషా, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు జక్కుల గట్టయ్య, సముద్రాల సుధాకర్, హుమాయిన్, కత్తెర్ల రాములు, మధు కృష్ణ, ఐఎన్టీయూసీ నాయకులు చావసాగర్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, సింగరేణి అధికారులు, కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులు, ప్రభావిత ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

